సంపుటి : 6
సంచిక : 3
జూన్ : 2006


# రచన
## ఇంటింటిపత్రిక


పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **నిరీక్షణ** చిత్రకారుడు : **ప్రసాద్**



చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*



**సంపాదకీయం..... 5**

## కథలు

గురుభ్యోన్నమః - వసుంధర ... 20

కథాప్రహేళిక :: నిజవేఁనేమో ... 37
- బి.వి. రమణరావు

పుడమి - పొడమి - శ్రీవిరించి ... 48

కథాపీఠం :: సంవేదన - వెలగా పార్వతి ... 58

పూల అమ్మాయీ - నూలు చీరె ... 72
- పొత్తూరి విజయలక్ష్మి

విప్రలాపము ... 85
- డా. జొన్నలగడ్డ మార్కండేయులు

అనువాద కథ :: మలిన రక్తం ... 90
-ఒరియా : డా. సంజయ కుమార్ శతపథి
తెలుగు : మహీధర రామశాస్త్రి

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## ప్రత్యేక రచన

నేటి కథ - కవనశర్మ ... 12

## శీర్షికలు

ఉత్తర రచన ... 6

పజిలింగ్ పజిల్ ... 8

నిర్వహణ : సత్యం మందపాటి

మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11

సాహితీవైద్యం - వసుంధర ... 43

అమెరికా కీలుబొమ్మ పదాలు - డా. వేద ... 84

అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి ... 89

ముళ్ళకుర్చీలు - ఎలక్ట్రాన్ ... 94

## సీరియల్ రచనలు

వీర విక్రమార్కము (అను)

బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 29

కలలు కాజేయకు... - శ్రీఉదయిని... 63

ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 77


వచ్చే సంచికలో...

# కథాప్రహేళిక ఫలితాలు

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-500 044
ఫోన్: 27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

అభినందన సంచికల్లో మనకు తరచూ కనపడే పేజీలు – ఆ వ్యక్తి మీద ప్రశంసల జల్లులు కురిపిస్తూ పదిహేను శాతం; ప్రకటనలు ఎనభై శాతం. కొంతమేరకు చదివి దాచుకోదగ్గ సంచికలు వచ్చినా వాటి సంఖ్య చాలా స్వల్పం. అయితే –

"అక్షర– 'డి.ఆర్' అభినందన" పేరిట ఇటీవల వచ్చిన గ్రంథం – అవును! సంచిక కాదు – గ్రంథమే! – తెలుగు సాహిత్యాభిమానులకు ఒక అపురూప కానుక! 'రచన' సైజులో 1254 (1194+60) పేజీలున్న ఈ పుస్తకం వెల అమూల్యం!!! (ఆ కారణంగానే ప్రకాశకుల అనుమతి లేకుండా వారి వివరాలు ఇవ్వలేకపోతున్నాం). 'డిఆర్'గా ప్రసిద్ధులయిన శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డిగారి అభినందన గ్రంథం ఇది. దీని సంపాదకవర్గ సభ్యుల పేర్లే రెండు పేజీలున్నాయి. ఇందులో వివిధ విషయాలపై 176 వ్యాసాలు తెలుగులోనూ, 24 వ్యాసాలు ఆంగ్లంలోనూ ఉన్నాయి. డి.ఆర్. జీవిత గమనాన్ని ప్రభావితం చేసిన విక్టర్ హ్యూగో, రవీంద్రనాథ్ టాగోర్, జవహర్‌లాల్ నెహ్రూ మొ॥వారి చిత్రాలు ప్రథమంగా దర్శనమిస్తాయి. అక్కడే ఆయన వ్యక్తిత్వం, గ్రంథ నిర్మాతల చిత్తశుద్ధి అవగతమవుతుంది.


ఈ గ్రంథంలోని రచలన్నీ చదవడానికి కొన్ని నెలలే పడుతుంది. ఆస్వాదించడానికి కొన్ని సంవత్సరాలే కావాలేమో! ఒక సమగ్ర సమీక్షకు అర్హమైన గ్రంథం ఇది. ఆ పని 'రచన'లో వీలువెంబడి నిర్వర్తించగలము.

ఇందులో అక్షరరూపాలే కాకుండా, చిత్ర రూపాలూ, ఛాయాచిత్రాలూ ఎన్నో అందంగా పొందుపరచబడ్డాయి. అడవి బాపిరాజు, ఎస్.ఎన్. చామకూర్, అంట్యాకుల పైడిరాజు, మొక్కపాటి కృష్ణమూర్తి మొ॥వారి రంగుల చిత్రాలూ; జామిని రాయ్; రాజారవివర్మ, ఆస్వాల్డ్ కూల్డ్రే, దామెర్ల రామారావు; చిత్త ప్రసాద్, కౌతా రామమోహనశాస్త్రి తదితరుల నలుపు–తెలుపు చిత్రాలూ; వయొలిన్ వాయిస్తున్న ద్వారం వెంకటస్వామి నాయుడుగారి ఛాయాచిత్రం... ఇలా ఎన్నెన్నో అపురూప చిత్రాలు ఈ గ్రంథానికి వన్నెతెచ్చాయి.

ఎందరో ప్రముఖుల శ్రమఫలితంగా రూపొందిన ఈ గ్రంథాన్ని అపురూపంగా ముద్రించిన 'కళాజ్యోతి ప్రాసెస్' వారు మిక్కిలి అభినందనీయులు!

విషయసూచికలో 160వ వ్యాస రచయిత పేరు తప్పిపోవడం; ఆయా రచనల మూలప్రచురణల వివరాలు ఇవ్వకపోవడం లాంటి కొన్ని తడబాట్లు లేకపోలేదు. ఒక పని చేయడం కష్టం. అందులోని లోటుపాట్లను కనుగొనటం తేలిక. ఇలాంటివి దిష్టిచుక్కల్లాంటివి మాత్రమే!

ఈ గ్రంథం అభినందన సంచికలకు సరికొత్త భాష్యం చెప్పింది. ఈ మంచి పంథాను మరింతమంది ఆచరించగలిగితే మరుగున పడిపోతున్న మంచి రచనలకు గ్రంథరూపం ఏర్పడి మరికొంత కాలం మనగలుగుతాయి.



కథాపీఠం 'కార్‌కార్' కథ బాగుంది. "అయినా మీ సత్తా నాకు తెలియదా" అన్న వాక్యం భర్తకి మెత్తని చెప్పు దెబ్బ. గౌరిగారు శ్రీ సిద్ధా కృష్ణమూర్తిగారిని గురించి కళ్ళకి కట్టినట్టు రాశారు. 'మాకాలేజీలో మధ్యాహ్న భోజన పథకం' అని కార్టూన్లు వేశారు. అది "మా బళ్ళో" అంటే బాగుండేది.

**– కె. రామారావు** *(హైదరాబాద్)*

మన కథల్లోని వెలుగుతనాన్ని – తెలుగుదనాన్ని నేటి తరానికి పరిచయం చేయాలన్న తపనతో – 'అనగనగా ఒక మంచి కథ' శీర్షికన – ప్రముఖ కథలను ప్రచురించడం – మన కథా వారసత్వపు ఖజానాకు సాహితీ నిధిగా చదువరులకు బోధపరిచే తీరు ప్రశంసార్హం. ఈ నెల రాజమన్నారుగారి కథ, ఆనందకృష్ణగారి కథ ఉత్తమ విలువలు కలిగి నేటి కథా రచయితలకు ఆదర్శప్రాయమనిపించేలా వున్నాయి. మీ కృషి అనితర సాధ్యమని చెప్పక తప్పదు. అమెరికాలో వలస జీవితంపై నిశాపతిగారి విసుర్లు బాగున్నాయి.

కీలుబొమ్మ పదాలు.. సో.. సో.. ఉగాది కార్టూన్స్ మరీ వ్యంగ్యంగా ఉన్నాయి. మిగతా కథలు కూడా – ఎంపిక విషయంలో మీరు తీసుకునే జాగ్రత్తకు సోదాహరణంగా నిలిచాయి. నవనవోన్మేషంగా నెలనెలా వెలువడుతున్న 'రచన' సంచిక పరిమళాలు ఆస్వాదయోగ్యమై, ఆహ్లాదకరమై వుంటున్నాయి. కృతజ్ఞతలు.

ఇంద్రప్రస్థంలో సీమంతం : పురాణ కావ్యకథను ఇతివృత్తంగా తీసుకుని స్వకపోలకల్పనలకు చేమకూర వారి పద్యాలను జోడించి వెలువరించిన పై శీర్షిక గల కథ బావుంది. విజయశ్రీగారి కల్పనా చాతురి విశేష ప్రతిభ గలది.

కృష్ణుడు – సుభద్రార్జునుల ప్రణయ ప్రసంగాన్ని సగంలో ఆపడం – అదీ పద్మ వ్యూహంలోకి వెళ్ళడం వరకు చెప్పడం – తర్వాత 'సశేషం' గా ముగియడం భావి కాలంలో జరిగిన కథా ఇతివృత్తానికి 'రూప కల్పన'గా బావుంది. కీ.శే. మల్లాది రామ




కృష్ణశాస్త్రిగారి కథల్లా సాహితీసురభిళ పరిమళాలను వెదజల్లిన ఈ కథను ప్రచురించిన మీరు, రాసిన రచయిత(త్రి)కి శుభాభినందనలు.

**– రావెల పురుషోత్తమరావు** *(గుంటూరు)*

'కథాపీఠం', 'బంధం' కథ చాలా బాగుంది. 'అర్నాద్'గారు కథని చాలా బాగా రాసేరు.

రమణయ్యగారి పాత్ర చాల ఉదాత్తంగా ఉంది. భార్య పోయిన తరువాత కొడుకు 'ప్రకాష్' తనతో తండ్రిని తీసుకుని వెడతాననటం చాలా సహజంగా ఉంది. ఈనాటి పరిస్థితుల ప్రభావం తెలిసిన రమణయ్యగారు నిరాకరించటం కూడా సహజంగానే ఉంది.

ఆనాటి సుందరమ్మగారు అత్తవారి పట్ల చూపిన ప్రేమాభిమానాలు కూడా చాలా సహజంగా ఉన్నాయి (ఆ రోజులు కాబట్టి). చిన్నతనం నుంచి తండ్రికి చేరువగా ఉన్న చిన్న కూతురు 'అమ్మాజి' చాలా ఉదాత్తంగా తన దగ్గరే తండ్రిని ఉంచుకుంటాననడం చదువరులకి, వచ్చిన బంధువులకి కూడా చాలా ఆనందం కలిగించింది. కాని రాను రాను అమ్మాజి పరిస్థితులు చక్కబడి తన పొజిషన్ మెరుగవగానే అందరిలాగా తండ్రి పట్ల నిరాదరణ, విముఖత చూపటం చదువరులకి అమ్మాజి కూడా అందరి లాంటి మామూలు మనిషే అని అనిపించక మానదు. జుగుప్స కూడా కలుగుతుంది. చిన్నల్లుడు, పెద్దల్లుడు కూడా చాలా సహజంగా న్యాయంగా ప్రవర్తించేరు. ఆ పాత్రలు నాకు చాలా నచ్చాయి. పెద్దల్లుడు శంకరం మామగారిని దగ్గర పెట్టుకొనననటానికి కారణం లలిత మనస్తత్వం తెలుసు కాబట్టి. అది ఒకవిధంగా చాలా సహజంగా సమంజసంగా కూడా ఉంది. ఒక విధంగా ఇది లలితకి గుణపాఠమేను. డబ్బుకి లోకం దాసోహం అన్నట్టు, పిల్లలు డబ్బు గురించి గౌరవించారా అనే అనుమానం రాక మానదు.

స్వార్థపరులైన పిల్లల మధ్య ఉండేకన్నా ఎవరిని నిందించకుండా నిస్వార్థంగా వృద్ధాశ్రమంలో చేరిపోవటం ద్వారా రమణయ్యగారి పాత్ర ఎంత ఉదాత్తమైనదో మనకి తెలుస్తుంది. చిన్న కూతురు అమ్మాజి రమ్మన్నా కూడా చాలా పెద్ద తరహాగా, నిరాకరించటం ఇంకా బాగుంది. అక్కడైనా ఆయనకు మన:శ్శాంతి కలుగుతుంది. రమణయ్య గారే కాదు ఆ స్థానంలో ఉన్న ప్రతి తల్లితండ్రి వృద్ధాశ్రమాలు ఆశ్రయించక తప్పదేమో మరి.

**– డి.జె. కుమారి** *(బరంపురం)*

నేనొక ఇంజనీరింగ్ విద్యార్థిని. నాకు సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువ. నాకు ఏ మాత్రం ఖాళీ సమయం దొరికినా చక్కటి పుస్తకాలు చదువుతూ ఉంటాను. మీ 'రచన' నాకు ఎంతగానో నచ్చింది. ఈ పుస్తకాన్ని చదువుతూ ఉంటే మీరు ఎంతో శ్రద్ధగా వెలువరిస్తున్నారని తెలుస్తోంది. విభిన్నమైన శీర్షికలతో ఇక ముందు కూడా వైవిధ్యాన్ని మన పత్రికలో చూడాలని ఆశిస్తూ....

**– జె. శ్రావణి** *(కొత్తగూడెం)*

'రచన' క్రమంగా వస్తుండడంతో మాకు చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా పజిలింగ్ పజిల్ కాస్త సులభంగా అనిపిస్తోంది ఇటీవల. ఈ నెల అనగా ఫిబ్రవరి 06 పజిలింగ్ పజిల్ అడ్డం 25కి వీళ్ళే రాముడికి సహాయం చేసింది. వానరమూక, లేదా వానరసేన ఏదైనా సరిపోతుంది. అందుకని నేను రా అని రాసి రెండూ వ్రాశాను. దయచేసి గమనించగలరు.

భానుమతి రామకృష్ణగారి అత్తగారి కథలు చాలా సంవత్సరాల క్రింద చదివినవి మరల ఒకసారి రివైజ్ చేసినట్లనిపించింది.

కాని 'చక్రపాణి ఇంద్రలోక యాత్ర' మాత్రం నేను చదవలేదు. చాలా బాగుంది. నిజంగా ఆమె సకల కళావల్లభురాలు. పొత్తూరి విజయలక్ష్మిగారి 'అత్తగారూ – స్వర్గంలో సీరియస్సూ' బాగుంది. కాని ఇంకా చక్కగా రాసి ఉండవచ్చు అనుకుంటాను. మొత్తానికి ఈ సంచిక చాలా బాగుంది. అభినందనలతో..

**– యస్. వసుంధర** *(హైదరాబాద్)*

ఈ మధ్య వృద్ధాప్యంలో తల్లిదండ్రులు పడే ఇబ్బందులు, పిల్లల నిరాదరణ గురించి చాలా కథలు వచ్చినయి. అలాంటిదే అర్నాద్ రాసిన 'బంధం' కథ. ఎవరికి తోచిన పరిష్కారం వాళ్ళు సూచిస్తున్నారు. కాని ఇది కేవలం వ్యక్తిగతంగా ఆర్థిక పరిస్థితులు బస్తీ జీవనం – ముఖ్యంగా ఆరోగ్య పరిస్థితులను బట్టి నిర్ణయించుకోవలసినది. అందరూ పరిష్కారం చెప్పే వాళ్ళే తప్ప ఎవరూ ఆదుకోరు. ఈ కథలో అమ్మాజి, రమణయ్యల ఉదాహరణ వారికే పరిమితం. కొన్ని వ్యాసాలు కూడా పూర్వం మాదిరి ప్రచురించండి. కవితలు తగ్గిపోతున్నాయి.

**– కె. రామారావు** *(హైదరాబాద్)*

డా. ఎ. సుబ్బారావుగారి 'రవి దశ అనంతరం' కథలో ఉపయోగించిన ఈ కింద కొటేషన్సు మచ్చుతునకలు. ఇవే యీ కథకు ముఖ్యాంశాలు. ఒక్క అక్షరమైనా విడవకుండా చదవాలనిపించే కథ.

☛ ప్రపంచంలో మనం ఒక భాగమైనా మనల్ని పట్టించుకోకుండా దానికిష్టమొచ్చినట్లు నడవడమే ప్రపంచం ప్రత్యేకత.

☛ మెదడులో ఉన్న గుజ్జు పదార్థం ఎందుకు స్పందిస్తుందో, ఎప్పుడు ఎలా స్పందిస్తుందో ఊహించలేం.

☛ నీ మీద నాకేమీ కోపం లేదు కాని నే వెళ్ళే సమయం ఆసన్నమైంది అని చెప్పకనే చెబుతూ మందహీనమైన, అలసిపోయిన కిరణాలను వదులుతూ, తప్పు చేసి అధికారులని తప్పించుకోబోతున్న దొంగలా, గబగబా, భూమిలోనికి తలదాచుకోవడానికి పరిగెడుతున్నాడు సూర్యుడు.

☛ వాడికీ మనకీ ఉన్న బంధం పురిలేని దారం వంటిది.

☛ అంట్లు కట్టిన కొమ్మ భూమిలో నాటాక, దానంతటదే పెరుగుతున్నప్పుడు తల్లి చెట్టుతో సంబంధం లేనట్లే.

☛ జీవితంలోఎన్నాళ్ళు బ్రతకడం అన్నది ముఖ్యం కాదు, ఎలా బ్రతికేం? అన్నది ముఖ్యం.

☛ మనిషికి వార్థక్యం ఎప్పుడు మొదలవుతుందంటే దాని గురించి ప్లాన్లు వేయడం మొదలెట్టిన దగ్గర్నుంచి.

ఉగాది పురస్కారమందుకొన్న 'ఎలక్ట్రాన్' చే రచించబడిన "ఇంటికి దీపం"లో మొదటి పేరాలోనే మానవ జీవితం పట్ల తనకున్న భావాలను సమూలంగా, సమగ్రంగా వివరించాడు. సృష్టికర్త ప్రతీప్రాణికి బుద్ధి అంటూ ఒక దాన్ని ప్రసాదించాడు. మానవుల్లో సృష్టికర్త ప్రసాదించిన బుద్ధిని ఇటు సక్రమమార్గంలో ఉపయోగించిన వారు తమ జన్మను సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో సమజీవులకు తమ ప్రవృత్తి ఉపయోగపడేలా కొందరు ఉంటే, అటు అక్రమ మార్గంలో దుర్వినియోగం చేసుకుంటూ సమాజంలో చీడపురుగుల్లా తయారై తమ కుటుంబసభ్యులకూ అటు సమాజానికి హాని కలిగిస్తూ తమ పబ్బాలను గడుపుకుంటున్నారు మరికొందరు. చివరకు మంచివారికి మంచి, చెడ్డ వారికి చెడు జరగడం సృష్టి ధర్మంగా రచయిత విపులీకరించారు.


మీ ఊళ్ళో 'రచన'
దొరకడం లేదా?
తరణోపాయం?
చందాదారులుగా
చేరడమే!


'రచన' ఏప్రిల్ 2006 సంచికలో పి.వి. రాజమన్నారు రచించిన "సావిత్రి" కథ గ్రాంథికం అయినప్పటికీ (1929–30 సంవత్సరములప్పటిది గనుక) వర్ణనలు లేకుండా (అప్పట్లో ప్రతీ వ్యక్తినీ, వ్యక్తిత్వాన్నీ, సంఘటనలను, ప్రకృతినీ వగైరాలను విపరీతంగా వర్ణించేవారు) కథా వస్తువు, కథనం పాతదైనప్పటికి ముగింపులో కథానాయకునికి కథానాయిక చెంపపెట్టు పెట్టినట్లు సమాధానపరచి పంపించేయడం ఒక చెంపపై కొడితే రెండో చెంప పగిలినట్లయింది. 20వ శతాబ్దం మొదటి సగం వరకూ గ్రాంథికంలో నవలలు, కథలూ చాలా వచ్చాయి. అందులో తేలికగా అర్థమయ్యే వాటిల్లో యిదొకటి. రచయితకు ధన్యవాదాలు. అప్పుడప్పుడు సరళ గ్రాంథికంలో నున్న కథలు పాతవైనా సరే ఈ 'రచన' పత్రికల్లో అచ్చు వేస్తారని ఆశిస్తూ.

**– ఎ. హరికుమార్** *(నాగపూర్)*

'ఇంటికి దీపం' కథలో శ్రీమతి, మాణిక్యం, ముత్యాలు – ముగ్గురు మూడు రకాల దీపాలుగా రచయిత చిత్రీకరించడం – వారి వారి విశ్లేషణలు సందర్భానుసారంగా రంగులు, చమ్కీలు అద్దినట్లుగా ఉంది. విడివిడిగా ఆ ముగ్గురి కథలలో కొత్తదనం లేకపోయినా, చూడడం, ఒకే కథలో త్రికోణంగా వ్యక్తీకరించడం, కథ ఎత్తుగడ, చెప్పే కొత్త పోకడ ఇంకొకరికి చెప్పాలని, చదివి వినిపించాలని అనిపించారు. ముఖ్యంగా, పావలాకి పుణ్యం – వస్తు ప్రచార విక్రయ యువకులు, ఎంత జాగర్తగా ఉద్యోగ నిర్వహణ, విలువలు కాపాడుకున్న వ్యక్తి పదవీ విరమణ తర్వాత – నిలువ నీడ ఏర్పాటు చేసుకోవడానికి (బదిలీలు వున్న ఉద్యోగంలో) ఎలా తార్కికంగా ఆలోచించి జీవనసరళితో కలిసిపోవాలో నర్మగర్భితంగా చెప్పారు – పాఠకుడికి వేరే ఆలోచించడానికి ఏమీ మిగల్చకుండా సూటిగా, స్పష్టంగా ఉంది కథ.

**– సి. బిందు** *(హైదరాబాద్)*

❁

# పజిలింగ్ పజిల్ - 161 'కీ' సొల్యూషన్

| | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 త | 2 స | మ | 3 దీ | యు | 4 లు | | 5 నా | 6 చెం | త | | 7 శి | ఖి | 8 వా | హ | 9 ను | 10 డు |
| 11 మ | ర | | న | | 12 గు | క్క | | గ | | 13 రా | శి | | న | | 14 ట్టు | బు |
| | 15 సం | 16 పా | ద | కు | డు | | 17 బి | ల్వ | 18 మం | | 19 ర | ణ | రం | 20 గ | ము | |
| 21 చె | | ద | | | 22 అ | రు | గు | | 23 దా | ర | ము | | | ణ | | 24 య |
| 25 వి | ను | ర | వే | మ | | | 26 వ | ము | ర | | | 27 మా | న | నీ | య | ము |
| లో | | క్ష | | | 28 కా | లు | ట | | 29 పు | లు | 30 పు | | | య | | డు |
| | 31 ఆ | లు | 32 మ | గ | లు | | 33 రా | 34 ని | వ్వు | | 35 నీ | ర | 36 స | ము | 37 గా | |
| 38 ఆ | న | | గ | | 39 జా | న | | లు | | 40 మ్రో | త | | మీ | | 41 డి | 42 ము |
| 43 మ | తి | లే | ని | వా | రు | | 44 క | వు | లు | | 45 ము | ఖా | ర | విం | ద | ము |

*విజేతలు కాని విజేతలు :* *పి.యస్.ఆర్.ప్రసాద్ (నెల్లూరు), వరాహగిరి శ్రీహర్ష, అనంత (గరివిడి), కణుగుల గ్రీష్మ (శ్రీకాకుళం), కే.వేం. విజయలక్ష్మి (మహాడ్), ఆర్. సత్యరాజన్ (కరీంనగర్), కట్టుకోలు సుబ్బారెడ్డి (ఉయ్యూరు), హెచ్. అరవింద (శ్రీకాకుళం), జి. త్రివిక్రమ్ (కడప), రామరాజు లక్ష్మీనారాయణ (గుంటూరు), యు.యు.యు. (ఎమ్మిగనూరు), దేవరం సతీష్‌కుమార్ (జగిత్యాల), కె. అమేయ (ఖమ్మం), టి.వి. అన్నపూర్ణ, ఎస్. వైదేహి (బెర్హంపూర్), జి. ముత్తుమారన్ (విజయవాడ), మున్నంగికుసుమ (గజియాబాద్), పెద్దాడ రుక్మిణి (సి.కా.నగర్), తాండ్యాల రామచందర్ (చెన్నూరు), టి.ఎస్. కళాధర్ (గుంతకల్), డి. వసుంధర (కావలి), ఎం. జగన్మోహనరావు (కరీంనగర్), నోరి గిరిజారాణి, ఆర్. భార్గవి (సికింద్రాబాద్), వేదుల పార్వతి, కురువాడ విజయలక్ష్మి, డి. దీపిక, శివలెంక మీనాకుమారి, నడిమింటి శ్రీరామమూర్తి, రావులపల్లి కేశవరావు, పానుగంటి శేషకళ, డా. ఎస్.ఆర్.కృష్ణ, పసుమర్తి కనకలత, బి.వియస్. మూర్తి, ఎస్. మనోరమ, డా. సరోజినీదేవి, వల్లభనేని మురళీధర్, వి. లలిత, కె.జె.ఎం. కృష్ణారావు, సరిపెల్ల ప్రభావతి, డి. ఉషారేవతి, చల్లా శారదాశాస్త్రి (హైదరాబాద్).*

*అందరికీ అభినందనలు!*

**1. ఆనాడు చక్రవర్తుల పాలనలో అండగా నిలచేది ఇతనేనట???**

**2. ఈనాడు రాజకీయాల్లో కీలకపాత్ర వహించేది కూడా ఇతనేనట???**

**3. పల్లెసీమల్లో కామందుల ఇంటి గుమ్మం ముందు ఉదయాన్నే ఎదురయ్యే మనిషిని కూడా ఇలానే అంటారట???**

**163**

**ముగింపు తేది: 10.7.2006**




**పై మూడు ప్రశ్నలకి కలిపి ఒకే సమాధానం రాసి పంపండి. కూపను జతచేయడం మరువకండి!!!**

కూర్పరి : **డి.జె. కుమారి** (బరంపురం)

**161వ సంచికలోని ప్రశ్నలు: 1. కన్నార్పక చూసేదెవరు? 2. ముక్కు లేకుండా బ్రతికేదెవరు? 3. ప్రసిద్ధమైన ఒక కథలో ఎండక మిగిలేదెవరు?**

సరైన సమాధానం : **చేప**

**విజేతలు:** కె.వి.రత్నం (సికింద్రాబాద్), బి.ఎస్. అశోక్‌కుమార్ (రాజమండ్రి)

**విజేతలు కాని విజేతలు:** డి.వి. సూర్యనారాయణ (రాజమండ్రి), డా. ఎ. రమాకళ్యాణ్ (తిరుచ్చి), పి. రామమోహన్‌రావు (విశాఖ), అల్లి రామకృష్ణ (కలికిరి), పెద్దాడ వెంకటేశ్వర్లు (సి.కా. నగర్), రమణమ్మ, రాగతి రత్నారామరాజు (విశాఖ), డి. వసుంధర (కావలి), యు.యు.యు. (ఎమ్మిగనూరు), దేవరం సతీష్‌కుమార్ (జగిత్యాల), కె. రమణయ్య (ఖమ్మం), ఎస్. వైదేహి (భువనేశ్వర్), జి.ముత్తుమారన్ (విజయవాడ), పి.వి. అన్నపూర్ణ(భువనేశ్వర్), రాచపూటి రమేష్ (తిరుపతి), నడవ ఆశీర్వాదం (బంటుమిల్లి), కొట్టక్కి ఇందిరా పట్నాయక్ (విజయనగరం), కె.ఆర్.రావు (విశాఖ), అద్దంకి లక్ష్మి (నవీ ముంబయి), వి.సుకుమారి (విజయనగరం), ఎం. కుసుమ (గజియాబాద్), డి.ఎస్. శంకర్ (వక్కలంక), తాండ్యాల రామచందర్ (చెన్నూరు), పెద్దాడ రుక్మిణి (సి.కా. నగర్), బి. రామారావు (చిత్తరంజన్), పి. వల్లీశాయి (విశాఖ), పి.ఎస్. కళాధర్ (గుంతకల్లు), కె.వి. ప్రసాద్ (టి.బి. డ్యామ్), రావెల పురుషోత్తమరావు (గుంటూరు), ఎ. గోపీనాథరావు (విజయనగరం), ఆర్.వి. చలం (ఒంగోలు), పోతరాజు లక్ష్మి (పుణే), ఆర్. ఇంద్రావతి (విజయవాడ), డా.మండువశ్రీ (ఒంగోలు), ఎన్. ఉద్భవ్ (బెంగుళూర్), గ్రంథి సత్యసుబ్బారావు (ఆలంబడి మైన్స్), జగత్‌కుమార్ కొచ్చెర్లకోట (రాజమండ్రి), కె.వసంత్‌కుమార్ (దేవరకొండ), కె. సూర్యప్రకాశరావు (నవీ ముంబయి), వై.ఎ.వి.ఆర్. నారాయణమూర్తి (నరసాపురం), వి.ఎ.కె. రంగారావు (చెన్నై), గోడా విజయలక్ష్మి (విశాఖ), వి. వెంకట రమణయ్య (కడప), పి.బి.యస్. ఇందిర (విజయనగరం), జి. ఉమాదేవి (వెస్ట్‌ఉడ్-అమెరికా), అద్దంకి చలపతిరావు (జేగురుపాడు), వి. ఉమామహేశ్వరి (కాకినాడ), వేచలపు దేముడు (కలిగొట్ల), కె.ఎన్.వి.ఎస్.ఎల్. రమేష్ (థానే), ఎన్. ఉమారావు (కాకినాడ), తోట రాజేశ్వరి (విశాఖ), జె. సావిత్రమ్మ (అనంతపురం), డా. ఎన్. హేమలత (కరీంనగర్), డి.జె. కుమారి (బరంపురం), పి.బి. సీతాదేవి (నరసాపురం), కామర్సు వెంకట శ్రీయ (ఏలూరు), పి.ఎల్.కె.శాస్త్రి (నవీ ముంబయి), కోవూరి కోటయ్య (చిర్రికూరపాడు), కె.ఎన్. శైలజ (ఇండోర్), అల్లంరాజు లక్ష్మి (ముంబయి), వరాహగిరి శ్రీహర్ష, అనంత్ (విజయనగరం), పి.యస్.ఆర్. ప్రసాద్ (నెల్లూరు), జి.రంగనాథరావు (విజయనగరం), విజయలక్ష్మి (మిర్యాలగూడ), వై. ఉషాకిరణ్ (కాకినాడ), వి.వి. జయమహాలక్ష్మి (హనుమకొండ), బెడదకోట పద్మావతి (నిడదవోలు), ఎ. హరికుమార్ (నాగపూర్), కె.ఎం.స్వామి (భువనేశ్వర్), ఆచంట హైమవతి (బెంగుళూర్), గొర్తి గున్నయ్యాచారి (విశాఖ), మండా వెంకట భ్రమరాంబ (విశాఖ), తాతిరాజు జగన్ (బరంపురం), వారణాసి సత్యవతి(కాకినాడ), బోనెం సత్యనారాయణ (ఉయ్యూరు), వాస్తు రామచంద్ర (నెల్లూరు), పొన్నాడ సుభద్రాదేవి (కాకినాడ), అరుణ (బిలాస్‌పూర్), కణుగుల గ్రీష్మ (శ్రీకాకుళం), ఎం. సత్యవతి (విజయనగరం), కే.వేం. విజయలక్ష్మి (మహాడ్), డా. ఎం. శ్రీనివాసరావు (నాగపూర్), మోచర్ల ప్రియదర్శిని (నర్సాపురం), ఎం. సుగుణ (నాగపూర్), పి. దేవసేనమ్మ (గూడూరు), హెచ్. అరవింద (శ్రీకాకుళం), ఆర్. సత్యరాజన్ (కరీంనగర్), కట్టుకోలు సుబ్బారెడ్డి (ఉయ్యూరు), రామరాజు లక్ష్మీనారాయణ (గుంటూరు), తెనాలి శేషగిరిరావు (పీలేరు), ఆదిభట్ల గిరిజ (విశాఖ), సుసర్ల వాణీరావు(ముంబై), కె.వి. సుభద్ర (విశాఖ), ఎ. సువర్ణ (బెంగుళూర్), ద్రోణంరాజు విజయభాస్కర్, సి. రాజ్యలక్ష్మి, సి. ఆరతి, కె.సత్యవతి, ఎస్. మనోరమ, ఎన్.రాజేశ్వరి, పసుమర్తి కనకలత, కె. రామారావు, డా. ఎన్. ఆర్. కృష్ణ, రావులపల్లి రుక్మిణి, ఆర్. భార్గవి, సి. రాఘవరెడ్డి, వేదుల పార్వతి, ఎల్. ఎస్. విశ్వనాథ్, సరిపెల్ల ప్రభావతి, కె.రఘుపతి, నడిమింటి శ్రీరామమూర్తి, యల్లంరాజు భవానీశంకర్, పెయ్యేటి ఆదిత్య, డి. ఉషారేవతి, కొండిపర్తి జగన్నాథ సుజయ్, చల్లా శారదాశాస్త్రి

**అందరికీ అభినందనలు!**

## విదేశీ చందాదారులకు విన్నపం

విదేశాల్లో ఉన్న 'రచన' చందాదారులు తమ e-mail ID ని తెలియజేయవలసిందిగా పేరుపేరునా కోరుతున్నాము. చందా కాలపరిమితి పూర్తయిన వివరం తెలియజేయడానికి గానీ, పంపిన చెక్కులు అందినట్లు తెలియజెప్పడానికి కానీ వీలుగా ఈ విన్నపం!


RACHANA e-mail : **talpasai@rachana.net; rachanapatrika@hotmail.com; rachanapatrika@yahoo.com**

## రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనే పాఠకులకు ప్రత్యేక విన్నపం

ఇటీవల రైల్వే బడ్జెట్ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖమంత్రిగారు రైల్వేస్టేషన్స్‌లో ఉన్న బుక్‌స్టాల్స్‌ను స్థానిక సంస్థలకో, స్థానిక నిరుద్యోగులకో అప్పజెప్తామన్నట్లు వార్తలు వచ్చేయి. ఇదే జరిగినప్పుడు ఇప్పటిలా రైల్వేస్టాల్స్‌లో 'రచన' కాపీలు లభ్యమవడం అనుమానమే! ఆ కారణంగా రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనుక్కునే పాఠకులు చందాదారులుగా చేరడం అనివార్యం అని గమనించవలసిందిగా కోరుతున్నాము.

## మనియార్డరు ద్వారా చందా పొడిగించే చందాదారులకు విన్నపం

ఇటీవల చాలా సందర్భాలలో ఎం.ఓ. ఫారమ్ మీద మాకు పోస్ట్‌మాన్ అందించే భాగంలో పంపినవారి చిరునామా లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతోంది. మళ్ళీ ఆ ఎం.ఓ. పంపిన వారు ఉత్తరం రాస్తే గానీ అది ఎవరు పంపారో అర్థం కాని పరిస్థితి ఎదురవుతోంది. ఆ కారణంగా ఎం.ఓ. పంపేవారు తప్పనిసరిగా "Space for communication" అని ఉన్న భాగంలో తమ పూర్తి చిరునామా వ్రాయవలసిందిగా కోరుతున్నాము.




**చందా కట్టి చందా కూపను పూర్తి చేయడం మీ వంతు!**

**'రచన'ను సగౌరవంగా మీకందివ్వడం మా వంతు!!**

# మలినరక్తం

అనువాద కథ

(ఒరియా కథ)

నిజానికి అతనొక ఆల్ రౌండర్. సిమ్మెంటు పని, తోటపని, ఎలక్ట్రికల్ స్విచ్‌లు విప్పడం, బిగించడంలాంటి అన్ని పనులు చేయగలడు ఘూసీరామ్. అతని భార్య నిర్మల తివారీగారి యింటి పని మనిషి. వంట, బట్టలుతకడం, వారిద్దరి పిల్లలకూ స్నానాలు చేయించి ఘూసీరామ్ రిక్షాలో కూర్చోబెట్టి స్కూలుకి పంపడం లాంటి పనులన్నీ ఆమె చేస్తుంది.

తివారీగారు ఎక్స్‌పోర్టు ఇంపోర్టు వ్యాపారంలో బిజీగా ఉంటాడు. పరువు ప్రతిష్టలు గల పెద్ద మనిషి. తివారీగారి భార్య పేరు మంజులత. ఆవిడ పనల్లా కాలు అరిగేలా తిరగడం, వారినీ వీరినీ విమర్శించడం, యింకా సమయం దొరికితే తోటపని చేసే ఘూసీరామ్ మీద పెత్తనం చెలాయించడమూను! జీతం బాగానే యిస్తారు కానీ, బీహారీ మనుషులు కదా, ఒరియా పనివాళ్ళ మీద జులుం బాగానే చలాయిస్తూంటారు. ఇచ్చిన జీతానికి పదిరెట్లు చాకిరీ చేయించుకుంటారు.

ఘూసీరామ్ తన తల్లిదండ్రులకు ఏకైక సంతానం. అతనికి ముందు పుట్టిన పిల్లలందరూ పురుడు శుద్ధి కాకుండానే చనిపోయేవారు. చివరకు సమలేశ్వరీ దేవికి మొక్కుకుంటే ఘూసీరామ్ దక్కేడు. పిల్లాడికి చెత్త పేరొకటి పెడితే దిష్టి తగలదనీ, చనిపోడనీ వారి నమ్మకం. ఈ కారణంగానే 'డమో, 'పాణో' జాతుల్లో ('డమో' = గొడ్డు చర్మం వలిచే జాతి, పాణో = డప్పుకొట్టే జాతి) చాకుల్లాంటి కుర్రాళ్ళకు యిలాంటి విచిత్రమైన పేర్లు పెడుతుంటారు. రామ్‌లు ఘూసీరామ్‌లుగా ఖాసీరామ్‌లుగా మారిపోతుంటారు.

ఘూసీరామ్ దంపతులకు ముందు తివారీగారి యింట్లో ఎంతమంది నౌకర్లు మారేరో చెప్పడం కష్టం. క్లబ్బునుంచి రాత్రి పదకొండు – పన్నెండు గంటలకు యింటికొస్తే నౌకరు వెళ్ళి గేటు తెరవాల్సిందే. ఒక్కోసారి పాపం ఘూసీరామ్ రోజంతా రిక్షాలాగి అలసిపోయి ఆదమరచి హాయిగా నిద్రిస్తూంటాడు. చుట్టుప్రక్కల వారంతా లేచిపోయేలా తివారీగారి కారు హారన్ అలా మ్రోగుతూ ఉంటుంది. ఘూసీరామ్ దంపతుల్లో ఒక సుగుణం వుంది. తివారీగారు ఎన్ని తిట్టినా నోరు విప్పి సమాధానం చెప్పరు.

ఘూసీరామ్ ముగ్గురు పిల్లలు కూడా తోటలో పనిచేస్తూ తండ్రికి సాయపడుతూంటారు. అజిత్, సుజిత్, సుమిత్ వాళ్ళ పేర్లు. పెద్దవాడు కొంచెం అల్లరివాడు. జామిచెట్టు యెక్కి ప్రక్కింటి పిల్లలకు జామకాయలు అమ్మేస్తూంటాడు. తివారీగారికి ఈ విషయం తెలియగానే చెట్టు కొట్టించేసారు.

ఘూసీరామ్, అతని ముగ్గురు పిల్లలు కలసి మేడమ్ మంజూదేవిగారి పర్యవేక్షణలో తోటను అద్భుతంగా తీర్చిదిద్దారు. చూసినవారంతా – 'అరె, పార్కులా వుందే!' – అంటూ మెచ్చుకోసాగేరు. ఘూసీరామ్ ఎక్కడెక్కడి పుష్పజాతుల్నీ తెచ్చి చాలా శ్రద్ధగా నిస్వార్థంగా పెంచసాగేడు.

ఆ సంవత్సరం తివారీగారి తోటకు ప్రథమ బహుమతి లభించింది. అంతక్రితం వరకూ ఐ.ఏ.ఎస్. అధికార్ల సతీమణులే పుష్పప్రదర్శనలో బహుమతులు పట్టుకుపోతూండేవారు. ఘూసీరామ్ కృషితో వారందరి ఆభిజాత్యం మట్టిలో కలిసింది.

ఓ సంవత్సరం కాదు, వరుసగా మూడు సంవత్సరాలు ఫల పుష్ప ప్రదర్శనలో ప్రథమ బహుమతిని మంజూ తివారీ పట్టుకుపోయింది. చాలామందికి ఆమె పేరు కంటగింపుగా తయారయింది. అంత మంచి పనిమనుషులు దొరకడం ఈ రోజుల్లో చాలా కష్టం. సింగపూర్, కెనడాల్లో మంజూ తివారీకి అన్నదమ్ములున్నారు. మాసాలకు మాసాలు యిల్లు వదలి వెళ్ళిపోతుంది తివారీ మేడమ్. ఆ సమయంలో అన్ని పనులూ ఘూసీరామ్, అతని భార్య చక్కబెడుతూంటారు. విదేశాలనుంచి తిరిగొస్తూ మంజూ తివారీ పనివాళ్ళకు దండిగానే బహుమతులు తెస్తూంటుంది.

క్రిష్టమస్ సెలవలకు పిల్లలను తీసుకుని మిసెస్ తివారీ పుట్టింటికి ఢిల్లీ వెళ్ళింది. ఇంట్లో తివారీగారు ఒక్కడూ ఉంటున్నాడు. ఈ సమయంలో బిజినెస్ తగ్గు ముఖం పట్టడమే కాదు, ఆయన తాగుడు కూడా రోజు రోజుకూ ఎక్కువ కాసాగింది. ఓనాడు తివారీగారు చేసిన వాంతిని శుభ్రం చేస్తూ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

మూలం: సంజయకుమార్ శతపథి
తెలుగు: మహీధర రామశాస్త్రి

## భోజనం దేహి రాజేంద్ర

మన చపాటి రొట్టెను నడిమికిని కోసి
సంచి వోలె పచ్చి శాకములను
దాని యందు పెట్టెదరు 'పీట' యంద్రది
కనుడు వినుడు అమెరికా కబుర్లు

'లెటసు'*, బ్రాకిలీ'** మరి 'టమాట' 'క్యారటు'
రకరకాలు నిమ్మరసము పిండి
శాకములను గూర్చ 'సల్లాదు'*** లౌనురా
కనుడు వినుడు అమెరికా కబుర్లు
*(*Lettuce ** Broccoli *** Salad)*

ఇండియాలో మనము పండించు కూరలు
చాలవరకు దొరకు 'మాలు' లందు
వీరసైజు నుండు 'బీర'యు 'ఎగ్ ప్లాంటు'*
కనుడు వినుడు అమెరికా కబుర్లు
*(*Egg plant= వంకాయ)*

కొత్తిమీర కట్ట కొనుము ఏబది సెంట్లు
వేసి చూడకది 'రుపీసు' లెక్క
గుండె ఝల్లు మనును కూర నోటికి పోదు
కనుడు వినుడు అమెరికా కబుర్లు

'డాలరు'నకు పదియె 'డైము'*లు, డైముకు
'సెంట్లు'** పదియె, ఐదు సెంట్లు, 'నికెలు'***
'క్వార్ట'**** రన్న నొక్క పాతిక సెంట్లురా
కనుడు వినుడు అమెరికా కబుర్లు
*(*Dime, **Cent, ***Nickel, **** Quarter)*

## ఇల్లలుక్కోరుగాని పండగ చేసుకుంటారు

'నూత్న వత్సరమ్ము'నున్ 'క్రిస్మసు'ల వంటి
పండుగలవి మనకు పరిచయమ్మె
రెండు క్రొత్త వికటి పండుగల్ దెలిపెద
కనుడు వినుడు అమెరికా కబుర్లు
*Halloween's day 31st October*




'హేలొవీను డే'న 'ఈవిల్ స్పిరిట్సు'ను
తరిమి కొట్ట పాత తరమువారు
భీతిగొల్పు వివిధ వేషాలు కట్టేరు
కనుడు వినుడు అమెరికా కబుర్లు

నేడు 'హేలోవీను' వేడుక, పిల్లలు
వింత వేషములను వేసికొంచు
'ట్రిక్కు' లేక 'ట్రీటు' మక్కువ నాడేరు
కనుడు వినుడు అమెరికా కబుర్లు
*Thanksgiving day - 4th Thursday of November*

బ్రిటను నుండి వచ్చి, రిట మత స్వేచ్ఛ క
యి, పదహారు వంద లిరువదియవ
యేట, వారలే, 'పిలిగ్రిము ఫాదరుల్'
కనుడు వినుడు అమెరికాకబుర్లు

అందె మొదటి పంట, ఆ పిలిగ్రిము ఫాద
రులకు, అపుడు నవంబరు నెలలోన;
దాని జరుపుకొంద్రు 'థాంక్సు గివింగు' గా
కనుడు వినుడు అమెరికా కబుర్లు

నాటి గురుతు నేడు నాల్గవ గురువార
మందు చేతురెంతొ సందడిగను
'టర్కి' వండు టిందు తప్పనిసరి విందు
కనుడు వినుడు అమెరికా కబుర్లు

(మరికొన్ని కబుర్లు వచ్చే సంచికలో)

*'సిలికానాంధ్ర - రచన' కథల పోటీలో ప్రోత్సాహక బహుమతి (రు. 500/-) పొందిన కథ*

# గురుభ్యోనమః

**జ**న్మనిచ్చిన తలిదండ్రులు నాకీ లోకాన్ని నాకలోకం చేసారు. తిండికీ, గుడ్డకూ, సాటి వారిలో గౌరవానికీ అవసరమైనవన్నీ సమ కూర్చిన వారప్పుడూ ఎప్పుడూ నాకు దేవుళ్ళు.

ఐతే దేవుడంటే నాకు ఆరాధనా భావమే తప్ప ఆసక్తి లేదు. కృతజ్ఞతే తప్ప భక్తి లేదు. గౌరవమే తప్ప నమ్మకం లేదు. ఎందుకంటే నేను నేనుగా ఎదగడానికి దేవుడు అడ్డొస్తాడని నా భయం.

దేవుడు గాలి, నీరు, నేల ఇచ్చాడు. తలి దండ్రులు సంరక్షణ ఇచ్చారు. ఈ ఇద్దరివల్లా జీవితమంటే వడ్డించిన విస్తరి అనే దురభిప్రా యం కలిగింది నాకు. చదువు పూర్తై ఈ ప్రపం చంలో నా కాళ్ళ మీద నేను నిలబడాల్సిన సమయమొచ్చేదాకా అది పోలేదు.

రెక్కలు అలిసిన తలిదండ్రులు. ఇంకా రెక్కలు రాని తమ్ముళ్ళూ చెల్లెళ్ళూ. లేత రెక్కలతో నేను. అదీ ఇంటి పరిస్థితి.

కులం, మతం, భాష, జాతి వగైరా భ్రమల్లో పడి ఈ ప్రపంచాన్ని రణరంగంగా మార్చిన మనుషులనేం చేయాలో తెలియని అయోమయం. మనిషిని మనిషి నుంచి వేరు చేయడంలో తన పాత్ర ఉన్నా ఏమీ చేయలేని అసహాయత. అదీ దేవుడి పరిస్థితి.

రాజమండ్రి ఆర్ట్సు కాలేజిలో బీయస్సీలో ఫస్టుక్లాసు తెచ్చుకున్న ఐదుగురిలోనూ నేనొకణ్ణి ఐతే ఆ ఘనత నా తలిదండ్రులదీ, దేవుడిదీనూ. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ చదవడానికి విశాఖపట్నం వచ్చేకనే నేను నేనయ్యాను. నేనొక ఉద్యోగిలా, ఇంటి నుంచి అందే డబ్బు జీతంలా ఫీలౌతూ - మొదటిసారిగా నా కాళ్ళ మీద నేను నిలబడ్డ అనుభూతి పొందాను. బాధ్యతలు తెలిసాయి. కష్టపడి చదివాను. వేణ్ణీళ్ళకు చన్నీళ్ళలా స్కాలర్‌షిప్పు వస్తే మెరిట్‌కు విలువుంది కాబోలని పొంగిపోయాను. మొదటి సంవత్స రం మొదటి రాంక్ సాధించినా ఫైనలియర్లో అనుకున్న బ్రాంచిలో సీటు రానప్పుడూ, ఆ బ్రాంచిలోనే మొదటి రాంక్ సాధించినా పీహెచ్.డీ చేయడానికి స్కాలర్‌షిప్ వెంటనే దొరకనప్పుడూ మెరిట్ విలువ ఇంతేనా అని కృంగిపోయాను. యూనివర్సిటీలో ఉద్యోగావ కాశాలుండీ చేజారిపోతూంటే చదువులతల్లి నిలయంలోనూ రాజకీయాలదే ప్రాధాన్యమని తెలిసి బెంగపడ్డాను.

మన పురాణాలను తరచి చూస్తే గురువు లపై సద్భావం కలుగదు. శుక్రుడు రాక్షస త్వాన్ని ప్రోత్సహించాడు. బృహస్పతి కాము కుడు. పరశురాముడు కులతత్వానికి ప్రాధాన్య మిస్తే, ద్రోణుడు పక్షపాత ధోరణి చూపాడు. యూనివర్సిటీలో గురువులు ఇలాంటి వారికి మాత్రమే ప్రతినిధులుగా ఉండడం చూసి భావిభారతాన్ని ఊహించుకుని నిరుత్సాహ పడ్డాను. ఐతే గురువుల విషయంలో 'దూరపుకొండలు గరుకు, దగ్గరి కొండలే నునుపు' అని మేరునగధీరుడైన నరసింహం మేస్టారి పరిచయం తెలియజెప్పింది. ఆయన శిష్యులకు తండ్రికాని తండ్రి. దేవుడు కాని దేవుడు.

ఎమ్మెస్సీ తర్వాత నాలుగేళ్ళు నరసిం హం మేస్టారి దగ్గర రీసెర్చిలో చేరి కెమిస్ట్రీలో పీహెచ్.డీ అయ్యాను. ఆ ఆరేళ్ళ జీవితమూ నాకు తెలిపినదేమిటంటే- కర్మభూమి అనబడే మన దేశం ధర్మ క్షేత్రమే కాదు- కురుక్షేత్రం కూడా. పౌరులందరూ యుయుత్సువులు. జీవన పోరాటంలో నేను నా వారితోనే తల పడాల్సి ఉంటుంది. అందుకు అవసరమైన మనస్థైర్యాన్నివ్వగలిగింది ఒక్క భగవద్గీత మాత్రమే!

అర్జునుడికి కృపాచార్యుడు తొలిగురువు. ద్రోణాచార్యుడు మలిగురువు. వారిరువురూ అతణ్ణి అమితంగా అభిమానించినా యుద్ధం వచ్చేసరికి శత్రువుల తరఫున పోరాడారు. అందుకే అర్జునుడి అసలు గురువు శ్రీకృష్ణుడు. ఆయన అన్ని సమయాల్లోనూ అర్జునుడికి తోడుగా ఉన్నాడు. అర్జునుడు తనవారిని ప్రత్యర్థులుగా చూసి నిర్వీర్యు డైనప్పుడు గీతాబోధనతో ఉత్తేజపరిచాడు.

నా అభిప్రాయంలో గురువు దేవుడు కాదు, కాకూడదు. మనవల్లకాని పనికి తన మీద ఆధారపడమంటాడు దేవుడు. ప్రయ త్నిస్తే వల్లకాని పనుండదని ప్రోత్సహిస్తాడు గురువు. మనిషికి దేవుడికంటే గురువువల్లనే ఎక్కువ ప్రయోజనం.

గీతలో శ్రీకృష్ణుడు చెప్పినదంతా భగవా నువాచగా ప్రస్తావించబడింది. కానీ గీతను పలికింది దేవుడు కాదు, గురువు. గురువాక్యం కాబట్టే భగవద్గీత అందరికీ ఆచరణయోగ్యా మైంది.

"కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన" అన్న గీతా ప్రవచనాన్ని ఆంధ్ర విశ్వ విద్యాలయ చిహ్నంలో పొందుపర్చడంలోని అంతరార్థమదేనని నరసింహం మేస్టారనే వారు. ఆయనతో నా సాన్నిహిత్యం నాలు గేళ్ళే ఐనా అది జన్మజన్మల బంధమనిపిం చింది. ఉద్యోగమొచ్చి దూరప్రాంతానికి వెడుతూంటే- నా కాళ్ళ మీద నిలబడుతున్నా నన్న సంతోషం అల్పం. మేస్టారికి దూరమౌ తున్నానన్న బాధ అనల్పం.

"ఇప్పుడు బాధపడుతున్నావు. రేపు మర్చిపోతావు. అదే మంచిది కూడా. కానీ నువ్వు జీవితంలో చాలాచాలా పైకొస్తావు - అప్పుడు కాస్త కిందకు చూడాలని మాత్రం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

వసుంధర

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | అమెరికా బేతాళుడి కథలు *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 2. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 3. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 5. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 7. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 12. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 13. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 15. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 16. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 19. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 23. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 26. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 27. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 28. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 29. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 30. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 31. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 33. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 34. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 35. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 38. | అర్థానుస్వారం | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 41. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | రమణీయం | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 44. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 45. | బంధం | అర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# బాల
## (1945-1959)
## విహంగ వీక్షణ సంపుటి




**Abroad:**
**US $70**
*(Including packing and forwarding charges by Air Mail)*

**1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to :**
**1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044**
**Ph : 040 - 2707 1500**


వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044




వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly




# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య) న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)























బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (మమ్ములు)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు
(స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి
(వై. రాంబాబు & శాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి

**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Abroad: US $70** *(Including packing and forwarding charges by Air Mail)*

**Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500**



